శ్రీ వేదవ్యాస కృత

# శివ పురాణం

2

## రుద్ర సంహిత - సృష్టి ఖండము

మూలం, వచనం



# శివ మహా పురాణము

# రుద్ర సంహితా – సృష్టిఖండః

## 1 – ముని ప్రశ్న వర్ణనము

శ్రీ గణేశాయ నమః | గౌరీ శంకరాభ్యాం నమః | అథ ద్వితీయా రుద్ర సంహితా ప్రారభ్యతే ||

**1 – విశ్వోద్భవస్థితిలయాదిషు హేతుమేకం గౌరీపతిం విదితతత్త్వమనంత కీర్తిమ్ |**
**మాయాశ్రయం విగతమాయ మచింత్య రూపం బోధస్వరూపమమలం హి శివం నమామి ||**
**2 – వందే శివం తం ప్రకృతే రనాదిం ప్రశాంతమేకం పురుషోత్తమం హి | స్వమాయయా**
**కృత్స్నమిదం హి సృష్ట్వా నభోవదంతర్బహి రాస్థితో యః ||**
**3 – వందేతరస్థం నిజగూఢ రూపం శివం స్వత స్స్రష్టు మిదం విచష్ట | జగంతి నిత్యం పరితో**
**భ్రమంతి యత్సన్నిధౌ చుంబకలో హవత్తమ్ ||**

శ్రీ గణేశునకు, శ్రీ గౌరీ శంకరులకు నమస్కారము. ఇపుడు రెండవది యగు రుద్ర సంహిత ఆరంభింపబడుచున్నది. జగత్తు యొక్క సృష్టి స్థితి లయాదులకు ఏకైక కారణము, గౌరీ దేవికి భర్త, తత్త్వముల నెరింగిన వాడు, అనంతమగు కీర్తి గలవాడు, మాయకు ఆశ్రయమైన వాడు, మాయచే ప్రభావితుడు కాని వాడు, మనస్సుచే ఊహింపశక్యము గాని రూపము గలవాడు, జ్ఞాన స్వరూపుడు, నిర్దోషుడునగు శివునకు నమస్కరించెదను. ప్రకృతి కంటే అతీతుడు, ఆది లేని వాడు, శాంతస్వరూపుడు, అద్వితీయుడు, పురుషోత్తముడునగు శివునకు నమస్కరించుచున్నాను. ఆయన ఈ జగత్తు నంతనూ తన మాయచే సృష్టించి, జగత్తునకు లోపల, బయట ఆకాశమువలె వ్యాపించి యున్నాడు. శివుడీ జగత్తును తన స్వరూపము

# 2 – నారదుని తపస్సు

**సూతుడు:**

**1 – ఏకస్మిన్ సమయే విప్రా నారదో మునిసత్తమః | బ్రహ్మపుత్రో వినీతాత్మా తపోర్థం మన ఆదధే ||**

**2 – హిమశైల గుహా కాచిదేకా పరమశో భనా | యత్సమీపే సురనదీ సదా వహతి వేగతః ||**

**3 – తత్రా శ్రమో మహాదివ్యో నానాశో భాసమన్వితః | తపోర్థం స యయౌ తత్ర నారదో దివ్య దర్శనః ||**

**4 – తం దృష్ట్వా మునిశార్దూలస్తేపే స సుచిరం తపః | బద్ధాసనం దృఢం మౌనీ ప్రాణానాయమ్య శుద్ధధీః ||**

**సూతుడు:**

ఓ విప్రులారా! ఒకప్పుడు మునిశ్రేష్ఠుడు, బ్రహ్మ గారి కుమారుడు, వినయస్వభావము కలవాడు నగు నారదుడు తపస్సును చేయ సంకల్పించెను. హిమవత్పర్వతము నందు ఒక మిక్కిలి సుందరమగు గుహ కలదు. దాని సమీపమునందు జీవనదియగు గంగ వేగముగా ప్రవహించుచుండును. అచట అనేక శోభలతో గూడిన దివ్యమగు ఆశ్రమము గలదు. పుణ్య దర్శనుడగు నారదుడు తపస్సు చేయుటకు అచటికి వెల్లెను. ఆ ముని పుంగవుడు ఆ ఆశ్రమమును చూచి, అచటనే దృఢమగు ఆసనమును వేసి, మౌనియై, ప్రాణాయామమును చేసి, పవిత్రాంతః కరణుడై దీర్ఘకాలము తపమాచరించెను.

**5 – చక్రే మునిస్సమాధిం తమహం బ్రహ్మేతి యత్ర హ | విజ్ఞానం. భవతి బ్రహ్మ సాక్షాత్కారకరం ద్విజాః ||**

**6 – ఇత్తం తపతి తస్మిన్ వై నారదే మునిసత్తమే | చకంమేథ శునాసీరో మనస్సం తాపవిహ్వలః ||**

**7 – మనసీతి విచింత్యాసౌ మునిర్మే రాజ్యమిచ్ఛతి | తద్విఘ్న కరణార్థం హి హరిర్యత్న మియేష సః ||**

# 3 – నారదుని మోహము

**ఋషులు:**

**1 – సూత సూత మహాభాగ వ్యాసశిష్య నమోస్తు తే | అద్భుతేయం కథా తాత వర్ణితా కృపయా పా నః ||**

**2 – మునౌ గతే హరిస్తాత కిం చకార తతః పరమ్ | నారదోపి గతః కుత్ర తన్మే వ్యాఖ్యాతు మర్హసి ||**

**ఋషులు:**

ఓ సూతా! మహాత్మా! వ్యాస శిష్యుడవగు నీక నమస్కారము. వత్సా! నీవు దయతో మాకు ఈ అద్భుతమగు గాథను వర్ణించితివి. ఓ వత్సా! మహర్షి వెళ్లగానే, విష్ణువు ఏమి చేసెను? నారదుడు ఎక్కడకు వెళ్లెను ? ఈ విషయములను వివరింపుము.

**వ్యాసుడు:**

**3 – ఇత్యాకర్ణ్య వచస్తేషాం సూతః పౌరాణి కోత్తమః | ప్రత్యువాచ శివం స్మృత్వా నానాసూతికరం బుధః ||**

**వ్యాసుడు:**

పౌరాణిక శ్రేష్ఠుడు, విద్వాంసుడు నగు సూతుడు వారి ఈ పలుకులను విని, అనేక గొప్ప లీలలను చేయు' శివుని స్మరించి, ఇట్లు బదులిడెను.

**సూతుడు:**

**4 – మునౌ యదృచ్ఛయా విష్ణుర్గతే తస్మిన్ హి నారదే | శివేచ్ఛయా చకారాతు మాయాం మాయా విశారదః ||**

**5 – ముని మార్గస్య మధ్యే తు విరేచే నగరం మహత్ | శత యోజన విస్తారమద్భుతం సుమనోహరమ్ ||**

# 4 – నారదునకు విష్ణువు ఉపదేశించుట

**ఋషులు:**

**1 – సూత సూత మహాప్రాజ్ఞ వర్ణితా హ్యద్భుతా కథా | ధన్యా తు శాంభవీ మాయా తదధీనం చరాచరమ్ ||**

**2 – గతయోర్గణయోశ్శంభోస్స్వయ మాత్మేచ్ఛయా విభో! | కిం చకార మునిః క్రుధో నారదస్మరవిహ్వలః ||**

**ఋషులు:**

ఓ సూతా! మహాజ్ఞానివగు నీవు అద్భుతమగు కథను చెప్పితివి. శివుని మాయ ధన్యురాలు. స్థావరజంగమాత్మకమగు జగత్తు ఆమె అధీనమునందున్నది. శివుని అనుయాయులిద్దరు శివుని ఇచ్ఛను గ్రహించి తమ స్థానమునకు వెళ్లిపోగా, కామపీడితుడగు నారదముని క్రుద్ధుడై ఏమి చేసెను?

**సూతుడు:**

**3 – విమోహితో మునిర్దత్వా తయాశ్శాపం యథోచితమ్ | జలే ముఖం నిరీక్ష్యాథ స్వరూపం గిరిశేచ్ఛయా ||**

**4 – శివేచ్ఛయా న ప్ర బుద్ధస్స్మృత్వా హరికృతచ్ఛలమ్ | క్రోధం దుర్విషహం కృత్వా విష్ణులోకం జగామ హ ||**

**5 – ఉవాచ వచనం క్రుద్ధస్సమిద్ధ ఇవ పావకః | దురుక్తి గర్భితం వ్యంగ్యం నష్టజ్ఞాన శ్శివేచ్ఛయా ||**

**సూతుడు:**

మోహితుడై యున్న నారదుడు వారిద్దరికి తగు శాపమునిచ్చి, నీటిలో తన ముఖమును, తన ఇతర స్వరూపమును చూచుకొనెను. ఇది అంతయూ శివుని ఇచ్ఛచే జరుగుచుండెను. ఆతనికి ఇంకనూ జ్ఞానప్రబోధము కాలేదు. ఆతడు విష్ణువు చేసిన మోసమును స్మరించి, సహింప శక్యము కాని కోపమును పొంది విష్ణులోకమునకు వెళ్లెను. ఇంధనము వేసిన అగ్ని

# 5 – నారదుడు తండ్రిని ప్రశ్నించుట

**సూతుడు:**

**1 – అంతర్హితే హరౌ విప్రా నారదో మునిసత్తమః | విచచార మహీం పశ్యన్ శివలింగాని భక్తితః ||**

**2 – పృథివ్యా అటనం కృత్వా శివరూపాణ్యనేకశః | దదర్శ ప్రీతితో విప్రా భుక్తిముక్తి ప్రదాని సః ||**

**3 – అథ తం విచరంతం కౌ నారదం దివ్యదర్శనమ్ | జ్ఞాత్వా శంభుగభౌ తౌ తు సుచిత్తముపజగ్మతుః ||**

**4 – శిరసా సుప్రణమ్యాశు గణావూచతుర్దరాత్ | గృహీత్వా చరణే తస్య శాపోద్ధారేచ్ఛయా చ తౌ ||**

**సూతుడు:**

ఓ విప్రులారా! విష్ణువు అంతర్ధానము కాగానే, నారద మహర్షి భక్తితో శివలింగములను దర్శిస్తూ, భూలోకమునంతయూ పర్యటించెను. ఓ విప్రులారా! ఆతడు భూలోకమును పర్యటించి, భుక్తిని ముక్తిని ఇచ్చే అనేక శివరూపములను ప్రీతితో దర్శించెను. దివ్యజ్ఞాని యగు నారదుడు ప్రసన్న మనస్కుడై భూలోకములో సంచరించుచున్నాడని తెలిసి, ఆ శంభుభక్తులిద్దరు ఆతని వద్దకు వచ్చిరి. తమకీయబడిన శాపము నుండి ఉద్ధారమును గోరు వారై వారిరువురు వెంటనే ఆతనికి తలవంచి నమస్కరించి, పాదములను పట్టుకొని ఆదరముతో నిట్లనిరి.

**శివభక్తులిద్దరు:**

**5 – బ్రహ్మపుత్ర సురక్షే హి శృణు ప్రీత్యావయోర్వచః | తవాపరాధకర్తా రావావాం విప్రో న వస్తుతః ||**

**6 – ఆవాం హరగణా విప్ర తవాగస్కారిణా మునే | స్వయంవరే రాజపుత్ర్యా మాయా మోహితచేతసా ||**

# 6 – విష్ణువు జన్మించుట

బ్రహ్మ:

1 – భో బ్రహ్మన్ సాధు పృష్టొహం త్వయా విబుధసత్తమ | లోకోపకారిణా నిత్యం లో కానాం హితకామ్యయా ||

2 – యత్ర్శుత్వా సర్వలోకానాం సర్వపాపక్షయో భవేత్ | తదహం తే ప్రవక్ష్యామి శివతత్త్వ మనామయమ్ ||

3 – శివతత్త్వం మయా నైవ విష్ణునాది యథార్థతః | జ్ఞాతం చ పరమం రూపమద్భుతం చ పరేణ న ||

బ్రహ్మ:

ఓ మహర్షీ! నీవు గొప్ప విద్వాంసుడవు. నిత్యము లో కుల హితమును గోరి, లోకమునకు ఉపకారము చేసే నీవు నన్ను చక్కగా ప్రశ్నించితివి. నేను నీకు చెప్పబోవు నిర్ద్లోషమగు శివతత్త్వమును విన్న మానవులందరి పాపములన్నియూ నశించును. శివతత్త్వమును నేను గాని, విష్ణువుగాని సమగ్రముగా నెరుంగము. అది సర్వోత్కృష్టమైనది, అద్భుతమైనది, ఇతరులకు తెలియరానిది.

4 – మహా ప్రలయకాలే చ నష్ట స్థావర జంగమే | ఆసీత్తమోమయం సర్వమనర్క గ్రహతారకమ్ ||

5 – అచంద్రమనహోరాత్ర మనగ్న్య నిలభూజలమ్ | అప్రధానం వియచ్ఛూన్య మన్యతేజో వివర్జితమ్ ||

6 – అదృష్టత్వాదిరహితం శబ్ద స్పర్శనముజితమ్ | అవ్యక్త గంధరూపం చ రసత్యక్తమది జ్ముఖమ్ ||

7 – ఇత్తం సత్యంధ తమసే సూచీభేద్యే నిరంతరే | తత్స ద్రహ్మేతి యద్ర్శుత్వా సదేకం ప్రతిపద్యతే ||

# 7 – విష్ణు బ్రహ్మల వివాదము

బ్రహ్మ:

1 – సుప్తే నారాయణే దేవే నా భౌ పంకజముత్తమమ్ | ఆవిర్బభూవ సహసా బృహద్వై శంకరేచ్ఛయా ||

2 – అనంతయష్టికాయుక్తం కర్ణికారసమప్రభమ్ | అనంత యోజనాయామ మనంతో వ్రాయసంయుతమ్ ||

3 – కోటి సూర్య ప్రతీకాశం సుందరం తత్త్వ సంయుతమ్ | అత్యద్భుతం మహారమ్యం దర్శనీయమనుత్తమమ్ ||

4 – కృత్వా యత్నం పూర్వవత్స శంకరః పరమేశ్వరః | దక్షిణాంగాన్నిజాన్మాం వై సాంబశ్శంభురజ్జనత్ ||

బ్రహ్మ:

నారాయణ దేవుడు నిద్రించగానే, శంకరుని ఇచ్ఛచే ఆతని నాభియందు ఉత్తమమగు పెద్ద పద్మ మొకటి ఆవిర్భవించెను. దానికి అంసంఖ్యాకములగు నాళములు ఉండెను. అది కర్ణికార పుష్పమువలె ప్రకాశించెను. అది అసంఖ్యాక యోజనముల వెడల్పు, ఎత్తు కలిగి ఉండెను. సుందరమగు ఆ పద్మము ప్రాకృతతత్త్వమలన్నింటితో గూడి కోటి సూర్యుల వలె భాసించెను. అత్యద్భుతము, సర్వశ్రేష్ఠము, అతి సుందరమునగు ఆ పద్మము చూడ ముచ్చట గొలిపెను. శుభములనిచ్చే పరమేశ్వరుడు సాంబశివుడు పూర్వము వలెనే యత్నము చేసి, తన దేహము యొక్క కుడి భాగమునుండి నన్ను సృష్టించెను.

5 – స మాయా మోహితం కృత్వా మాం మహేశో ద్రుతం మునే | తన్నాభి పంకజాదావిర్భావయామాస లీలయా ||

6 – ఏవ మాద్యాత్తతో జజ్ఞే పుత్రోహం. హేమగర్భకః | చతుర్ముఖో రక్తవర్ణ స్త్రీ పుండ్రాంకితమస్తకః ||

7 – తన్మాయామోహితశ్చాహం నావిదం కమలం వినా | స్వదేహజనకం తాత పితరం జ్ఞానదుర్బలః ||

# 8 – శబ్ద బ్రహ్మ

బ్రహ్మ:

1 – ఏవం తయోర్మునిశ్రేష్ఠ దర్శనం కాంక్షమాణయోః | విగర్వయోశ్చ సురయోస్సదా నౌ స్థితయోర్మునే ||

2 – దయాలు రభవచ్ఛంభుర్దీనాం ప్రతిపాలకః | గర్వీణాం గర్వహర్తా చ సర్వేషాం ప్రభురవ్యయః ||

3 – తదా సమభవత్తత్ర నాదో వై శబ్దలక్షణః | ఓ మోమితి సురశ్రేష్ఠాత్సువ్యక్తః ప్లుతలక్షణః ||

4 – కిమిదం త్వితి సంచింత్య మయా తిష్ఠన్మహాస్వనః | విష్ణుస్సర్వ సురారా ధ్యో నిర్వైరస్తుష్టచేతసా ||

బ్రహ్మ:

ఓ ముని శ్రేష్ఠా! గర్వము తొలగి, దర్శనమును కోరి, అచట నిలబడియున్న మా ఇద్దరిపై, దీనులను రక్షించువాడు, గర్వము నడంచువాడు, సర్వ ప్రాణులకు ప్రభువు, వినాశము లేనివాడు నగు శివునకు దయకలిగెను. అపుడచట దేవతా శ్రేష్ఠుడగు శివుని నుండి, ఓం ఓం అనే స్పష్టమగు, దీర్ఘమైన శబ్దము బయలుదేరెను. ఈ మహాశబ్దము ఏమై యుండును? అని తలంచుచూ, సర్వ దేవతలచే పూజింపబడే విష్ణువు, వైరిభావము తొలగుటచే సంతోషముగా నున్న మనస్సుగలవాడై, నాతో గూడి నిలబడి యుండెను.

5 – లింగస్య దక్షిణే భాగే తథాపశ్యత్సనాతనమ్ | ఆద్యం వర్ణమకారాఖ్య ముకారం చోత్తరం తతః ||

6 – మకారం మధ్యతశ్చైవ నాదమంతేస్య చోమితి | సూర్య మండల వద్దృష్ట్వా వర్ణమాద్యం తు దక్షిణే ||

7 – ఉత్తరే పావక ప్రఖ్యముకారమృషిసత్తమ | శీతాంశు మండల ప్రఖ్యం మకారం తస్య మధ్యతః ||

# 9 – శివ తత్త్వము

బ్రహ్మ:

1 – అథాకర్ణ్య నుతిం విష్ణుకృతాం స్వస్య మహేశ్వరః | ప్రాదుర్బభూవ సుప్రీతస్సవామం కరుణానిధిః ||

2 – పంచవక్త్రWనయనో భాలచంద్రో జటాధరః | గౌరవర్ణో విశాలాక్షో భస్మోద్ధూలిత విగ్రహః ||

3 – దశబాహుర్నీలగలస్సర్వాభరణ భూషితః | సర్వాంగ సుందరో భస్మత్రిపుండ్రాంకితమస్తకః ||

4 – తం దృష్ట్వా తాదృశం దేవం సవామం పరమేశ్వరమ్ | తుష్టావ పునరిష్టాభిర్వాగిర్విష్ణుర్మయా సహ ||

బ్రహ్మ:

దయానిధి యగు మహేశ్వరుడు, విష్ణువు మరియు నేను చేసిన స్తోత్రములను విని, చాల సంతసించి, ఉమతో కలిసి ఆవిర్భవించెను. అయిదు మోములు మూడు కన్నులు గలవాడు, నుదుట చంద్రుడు గలవాడు, జటలను ధరించిన వాడు, తెల్లని దేహవర్ణము గలవాడు, నిడివి కన్నులవాడు, భస్మపూయబడిన దేహము గలవాడు, పది చేతులు గలవాడు, నీలకంఠుడు, సర్వాభరణములచే అలరారువాడు, సర్వాంగసుందరుడు, భస్మ త్రిపుండ్రముచే అలంకరింపబడిన లలాటము గలవాడు, ఉమతో కూడియున్న వాడునగు పరమేశ్వరుని చూచి విష్ణువు మరియు నేను మరల ప్రియవచనములతో స్తుతించితిమి.

5 – నిగమం శ్వాసరూపేణ దదౌ తస్మై తతో హరః | విష్ణవే చ ప్రసన్నాత్మా మహేశః కరుణాకరః ||

6 – తతో జ్ఞానమదాత్తస్మై హరయే పరమాత్మనే | పరమాత్మా పునర్మహ్యం దత్తవాన్ కృపయా మునే ||

7 – సంప్రాప్య నిగమం విష్ణుః పప్రచ్ఛ పునరేవ తమ్ | కృతార్థస్సాంజలిర్నత్వా మయా సహ మహేశ్వరమ్ ||

# 10 – పరమ శివతత్త్వము

పరమేశ్వరుడు:

1 – అన్యచ్ఛృణు హరే విష్ణో శాసనం మమ సువ్రత | సదా సర్వేషు లోకేషు మాన్యః పూజ్యో భవిష్యసి ||

2 – బ్రహ్మణా నిర్మితే లోకే యదా దుఃఖం ప్రజాయతే | తదా త్వం సర్వదుః ఖానాం నాశాయ తత్పరో భవ ||

3 – సహాయం తే కరిష్యామి సర్వకార్యే చ దుస్సహే | తవ శత్రూన్ హనిష్యామి దుస్సాధ్యాన్సరమోత్కటాన్ ||

4 – వివిధానవతారాంశ్చ గృహీ త్వా కీర్తి ముత్తమామ్ | విస్తారయ హరే లోకే తారణాయ పరో భవ ||

పరమేశ్వరుడు:

హే విష్ణో! నీవు మంచి నిష్ఠగలవాడవు. మరియొక మాటను వినుము. నీవు లోకములలో సర్వదా ఆదరణీయుడవు, పూజ్యుడవు కాగలవు. ఇది నా శాసనము. బ్రహ్మ నిర్మించిన సృష్టిలో దుఃఖము పెచ్చు పెరిగినప్పుడు నీవా దుఃఖములనన్నిటినీ నాశము చేయుట యందు తత్పరుడవు కమ్ము. నేను నీకు కఠిన కార్యములన్నిటియందు సహాయము చేసెదను. మహాబలశాలురు, దుర్జయులు నగు నీ శత్రువులను సంహరించెదను. హే హరే! నీవు విభిన్న అవతారములను ధరించి లోకములో శ్రేష్ఠమగు కీర్తిని విస్తరించుకొనుము. లోకములను రక్షించుట యందు తత్పరుడవు కమ్ము.

5 – గుణ రూపో హ్యయం రుద్రో హ్యనేన వపుషా సదా | కార్యం కరిష్యే లోకానాం తవాశక్యం న సంశయః ||

6 – రుద్ర ధ్యేయో భవాం శ్చైవ భవధ్యేయో హరస్తథా | యువయోరంతరం నైవ తవ రుద్రస్య కించన ||

7 – వస్తుత శ్చాపి చైకత్వం వరతోరపి తథైవ చ | లీలయాపి మహా విష్ణో సత్యం సత్యం న సంశయః ||

# 11 – శివ పూజా విధి

ఋషులు:

1 – సూత సూత మహాభాగ వ్యాస శిష్య నమోస్తు తే | —— వివాద్యాద్భుతా శైవకథా పరమపావనీ ||

2 – తత్రాద్భుతా మహా దివ్యా లింగోత్పత్తి శ్రృతా శుభా | శ్రుత్వా యస్యాః ప్రభావం చ దుఃఖనాశో భవేదిహ ||

3 – బ్రహ్మ నారద సంవాదమను సృత్య దయానిధే | శివార్చనవిధిం బ్రూహి యేన తుష్టో భవేచ్ఛివః ||

4 – బ్రాహ్మణైః క్షత్రియైర్వైశ్యైశ్శూ ద్రైర్వా పూజ్యతే శివః | కథం కార్యం చ తద్ బ్రూహి యథా వ్యాసముఖాచ్ఛృ తమ్ ||

5 – తచ్ఛృత్వా వచనం తేషాం శర్మదం శ్రుతి సంమతమ్ | ఉవాచ సకలం ప్రీత్యా ముని ప్రశ్నాను సారతః ||

ఋషులు:

"ఓ సూతా! మహాత్మా! వ్యాస శిష్యుడవగు నీకు నమస్కారము. నీవు అద్భుతము, పరమ పావనము అగు శివకథను వినిపించితివి. దాని యందు మేము మిక్కిలి దివ్యము, శుభకరమునగు లింగావిర్భావమును వింటిమి. ఈ గాథను విన్నచో ఆ ప్రభావము వలన ఈ సంసారములో దుఃఖము నశించును. ఓ దయా సముద్రా! నీవు బ్రహ్మ నారద సంవాదముననను సరించి, శివునకు ప్రీతికరమగు అర్చన విధిని చెప్పుము. బ్రాహ్మణ క్షత్రియ వైశ్యశూద్రులు శివుని పూజింతురు. ఈ పూజను ఎట్లు చేయవలెను? నీవు వ్యాసుని ముఖమునుండి విన్న ఆ పూజా విధిని చెప్పుము. సుఖకరము, వేద సమ్మతమునగు వారి ఆ మాటను విని, సూతుడు ప్రీతితో మునుల ప్రశ్నకు అను రూపముగా సర్వమును బోధించెను.

సూతుడు:

6 – సాధు పృష్టం భవద్భిశ్చ తద్రహస్యం మునీశ్వరాః | తదహం కథయామ్యద్య యథా బుద్ధి యథాశ్రుతమ్ ||

# 12 – సార, అసార వస్తు విచారము

నారదుడు:

1 – బ్రహ్మన్ ప్రజాపతే తాత ధ్యన్యస్త్వం శివసక్తధీః | ఏత దేవ పునస్సమ్యగ్ బ్రూహిమే విస్తరాద్విధే ||

నారదుడు:

ఓ ప్రజాపతీ! తండ్రీ! శివుని యందు లగ్నమైన మనస్సు గల నీవు ధన్యుడవు. హే బ్రహ్మన్! ఈ విషయమునే మరల వివరముగా చెప్పుము.

బ్రహ్మ:

2 – ఏకస్మిన్ సమయే తాత ఋషీనాహూయ సర్వతః | నిర్జరాంశ్చావదం ప్రీత్యా సువచః పద్మ సంభవః ||

3 – యది నిత్యసుఖే శ్రద్ధా యది సిద్ధేశ్చ కాముకాః | ఆగంతవ్యం మయా సార్ధం తీరం క్షీరపయోనిధీః ||

4 – ఇత్యేతద్వచనం శ్రుత్వా గతాస్తే హి మయా సహ | యత్రాస్తే భగవాన్ విష్ణుస్సర్వేషాం హితకారకః ||

5 – తత్ర గత్వా జగన్నాథం దేవదేవం జనార్దనమ్ | ఉపతస్థుస్సురా నత్వా సుకృతాంజలయో మునే ||

6 – తాన్ దృష్ట్వా చ తదా విష్ణు ర్బ్రహ్మాద్యానమరాన్ స్థితాన్ | స్మరన్ శివపదాంభోజమబ్రవీత్పరమం వచః ||

బ్రహ్మ:

వత్సా! ఒకప్పుడు పద్మ సంభవుడనగు నేను అన్ని చోట్ల నుండి ఋషులను, దేవతలను ఆహ్వానించి వారితో ప్రేమగా నిట్లంటిని. మీకు శాశ్వత సుఖమునందు శ్రద్ధ, మోక్షమునందు ఇచ్ఛ ఉన్నచో నాతో పాలసముద్ర తీరమునకు రండు. ఈ మాటను విని వారు నాతో బయల్దేరిరి. సర్వులకు హితమును చేసే విష్ణు భగవానుడు గల చోటికి వెళ్లితిమి. ఓ మహర్షీ!

# 13 – శివ పూజ

బ్రహ్మ:

1 - అతః పరం ప్రవక్ష్యామి పూజా విధి మనుత్తమమ్ | శ్రూయతా మృషయో దేవా స్సర్వకామ సుఖా వహమ్ ||

2 - బ్రాహ్మీ ముహూర్తే చోత్థాయ సంస్మరేతాంబకం శివమ్ | కుర్యాత్తత్రార్థనాం భక్త్యా సాంజలిర్నతమస్తకః ||

3 - ఉత్తిష్ఠోత్తిష్ఠ దేవేశ ఉత్తిష్ఠ హృదయేశయ | ఉత్తిష్ఠ త్వముమాస్వామిన్ బ్రహ్మాండే మంగలం కురు ||

4 - జానామి ధర్మం న చ మే ప్రవృత్తిః జానా మ్య ధర్మం న చ మే నివృత్తిః | త్వయా మహాదేవ హృది స్థితేన యథా నియుక్తోకస్మి తథా కరోమి ||

బ్రహ్మ:

ఓ ఋషులారా! దేవతలారా! మీకీ పైన సర్వశ్రేష్ఠము, సర్వకామనలను సుఖమును ఇచ్చునది యగు పూజావిధిని చెప్పగలను. వినుడు. బ్రాహ్మ ముహూర్తము నందు లేచి సాంబ సదాశివుని స్మరించవలెను. తలవంచి, అంజలి యొగ్గి భక్తితో ఆయనను ప్రార్థించవలెను. ఓ దేవదేవా! లెమ్ము, హృదయము నందుండు వాడా! లెమ్ము, ఉమాపతే! నీవు లెమ్ము. జగత్తునకు మంగళములనిమ్ము. నేను ధర్మము నెరింగియూ, అనుష్ఠంపకున్నాను. అధర్మము నెరింగి యూ పరిహరింపకున్నాను. ఓ మహాదేవా! హృదయమునందున్న నీవు ఎట్లు ఆజ్ఞాపించిననూ, అటులనే చేసెదను.

5 - ఇత్యుక్త్వా వచనం భక్త్యా స్మృత్వా చ గురుపాదకే | బహిర్గచ్ఛే ద్దక్షిణాశాం త్యాగార్థం మలమూత్రయోః ||

6 - దేహ శుద్ధిం తతః కృత్వా సమ్మృజ్జలవిశో ధనైః | హస్తౌ పాదౌ చ ప్రక్షాల్య దంత ధావనమాచరేత్ ||

7 - దివానాథే త్వనుదితే కృత్వా వై దంతధావనమ్ | ముఖం షోడశవారం తు ప్రక్షాల్యాంజలిభిస్తథా ||

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Siva+Puranam+Rudra+Samhitha+Srushti+Khandam**

* * *